# 2 నుండి నరసింహుడి జయంతి ఉత్సవాలు

**యాదగిరిగుట్ట,ఏప్రిల్ 26 (మనం న్యూస్ ):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో మే రెండు నుండి నాలుగు వరకు మూడు రోజులపాటు నృసింహ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో గీత రెడ్డి తెలిపారు. స్వామి వారి జయంతి ఉత్సవాలను యాదాద్రి తో ఓ పాటు అనుబంధ ఆలయమైన పాతగుట్ట దూబగుంటపల్లి లోని యోగానంద నరసింహ స్వామి టెంపుల్ లో కూడా జయంతి ఉత్సవాలు ఏకకాలంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట పాత గుట్ట రూప గుంటపల్లి ఆలయంలో రెండున ఉదయం 9:30 గంటలకు స్వస్తివచనం విశ్వక్సేన పూజ



పుణ్యాహవాహనం రక్షాబంధనం కుంకుమార్చనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టాలున్నారు.4న నిర్వహించే పూర్ణాహుతి నరసింహుడి జయంతి నరసింహ అవతార ఆవిర్భావ ఘట్టంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ 6లో...



మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 27 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6

# డిటిసిపి లే అవుట్లపై...నజర్..!



- –మున్సిపాలిటీల వారిగా తనిఖీలకు ప్రత్యేక బృందాలు
- –నిబంధనల ప్రకారం పది శాతం భూములు ఇస్తున్నారా లేదా అనే విషయంపై ఆరా
- –కలెక్టర్ ఆదేశాలతో రేపో మాపో రంగంలోకి దిగనున్న అధికారులు
- –జిల్లాలోని అన్ని పుర పట్టణాల్లో పరిశీలన
- –అక్రమ వెంచర్ల నిర్వాహకుల గుండెల్లో గుబులు

**సూర్యాపేట ఏప్రిల్ 26 మనం న్యూస్ః**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..... 2019 ఆగస్టు మాసంలో నూతన మున్సిపల్ చట్టంను తీసుకువచ్చిన విషయం తెలిసిందే.... దీని ప్రకారం...... రియల్టర్‌లు మున్సిపల్ పరిధిలో నిర్మించబోయే డిటిసిపి లే అవుట్‌లకు సంబంధించిన పుర నిబంధనల ప్రకారం పది శాతం భూమిని ఇవ్వాల్సి ఉంటుంది..... అయితే సంబంధిత డిటిసిపి లే అవుట్ యజమాని తాను వేసిన వెంచర్‌లోని పది శాతం భూమిని మున్సిపలిటీకి గిఫ్ట్ డిడి పేరుతో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది...... కానీ ఈ నిబంధనలు కొన్ని మున్సిపాలిటీలలో రియల్టర్‌లు కొంతమంది తుంగలో తొక్కారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి..... ఈ నేపథ్యంలో నూతన చట్ట ప్రకారం నిబంధనలు పాటించకుండా డిటిసిపి లే అవుట్లను నిర్మాణం చేపట్టిన వారిపై కొరడ ఝులిపించేందుకు అధికారులు సిద్ధమయ్యారు..... పేట జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 మున్సిపాలిటీలలో అక్రమంగా లే అవుట్ చేశారనే ఆరోపణలు ఇటీవల కాలంలో వెలుగులోకి వస్తుండటంతో...... ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లాలోని 5 మున్సిపాలిటీల లోని వెలసిన లే అవుట్లను..... నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అనే చూసేందుకు ప్రత్యేక.... బృంధాలను ఏర్పాటు చేసి డిటిసిపి లే అవుట్లను పరిశీలించేందుకు..... అధికార యంత్రంగం రంగంలోకి దిగినట్లు సమాచారం..... అయితే నూతన మున్సిపల్ చట్టం 2019 ప్రకారం అప్పటి నుండి చేసిన డిటిసిపి లే వెంచర్లకు ఈ నిబంధనలు వర్తించే విధంగా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.... సర్కార్ నిబంధనల ప్రకారం సంబంధిత లే అవుట్ దారుడు ఒక ఎకరానికి..... పది గుంటల భూమిని మున్సిపాలిటీకి ఇవ్వాల్సి ఉంటుంది...... కానీ కొన్ని మున్సిపాలిటీ పరధిలో వెలసిన లే అవుట్‌లలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో వీటికి చెక్ పెట్టేందుకు ఉన్నత అధికారులు దృష్టి సారించినట్లు వినికిడి...... వెంచర్లు నిర్మాణం చేసిన 6లో...

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తే సహించం: మంత్రి

**సూర్యాపేట ఏప్రిల్ 26 మనం న్యూస్ః** రైతుల నుండి ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యలయంలో అధికారులు రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ఇప్పటి వరకు 20వేల బస్తాలు మాత్రమే కొనుగోలు చేయడం ఏమిటాని మండి పడ్డారు. మిల్లర్లు



కొనుగోలు వేగవంతం చేయాలని, సరిపడా హమీలను ట్రాన్స్‌పోర్టు లారీలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నాణ్యత పరిణామాల పేరుతో ధాన్యం కొతలు వద్దని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. ఆకాల వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని, తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని, సూచించారు. ఆకాల వర్షానికి జరిగిన పంట నష్టాన్ని అధికారులు వెంటనే వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా సిఎమ్మార్ బియ్యం అక్రమాలపై క్రిమినల్ కేసులతో పాటు, రికవరి డిఫాల్ట్‌పై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇప్పటివరకు 293 కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్న ఇంత తక్కువ సేకరించడంపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో 72 రైస్ మిల్లులు ఉండగా 37 మిల్లులు మాత్రమే ధాన్యం కొనుగోలుకు ముందుకు రావడంఏంటని అధికారులను ప్రశ్నించారు. తడిసిన ధాన్యం గురించి రైతులు ఆందోళన చెందవద్దని, ఇప్పటికే ముఖ్యమంత్రి కేసిఆర్ 6లో...

# బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

## 1కోటి 12లక్షల నగదు, 2 కార్లు(30 లక్షలు), 14 మొబైల్ ఫోన్స్(3 లక్షలు ) స్వాధీనం

## 9 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలింపు

## చిట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ అపూర్వ రావ్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** చట్ట విరుద్ధమైన క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న తొమ్మిది మంది నిధుతులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక కోటి 12 లక్షల నగదు , 30 లక్షల విలువగల రెండు కార్లు, 3 లక్షల విలువ గల 14 సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకున్నట్లు నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వరావ్ తెలిపారు.... బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని



మయూరి నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ సాయి దత్త అపార్ట్మెంట్ ప్లాట్ నెంబర్ 303 లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు 1 టౌన్ సీఐ రాఘవేందర్ ఎస్ ఐ శివ తేజ, టాస్క్ ఫోర్స్ సిబ్బంది , స్పెషల్ టీం ఎస్ ఐ విజయ్ కుమార్, 2 టౌన్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు అపార్టుమెంట్ లోకి ప్రవేశించి ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న బంటు రాజేష్, కొల సాయి కుమార్, రాచబంతి జీవన్ కుమార్ , నోట్ల సత్యానారాయణ, శాఖమూరి ఉదయ్ కుమార్, బంటు సంతోష్, గంధం నవీన్ కుమార్, బంటు 6లో...

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తనివ్వం

## – పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

## – పీఏసీఎస్ ఆధ్వర్యంలో 14 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**బీబీనగర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని సంఘం చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పడమటి సోమారం, మక్తానంతారం, వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవపురం, చిన్నరావులపల్లి, బట్టుగూడెం, గుర్రాలదండి, నీలాతండా, మాదారం, రావిపహాడ్, ముగ్దంపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డిలతో కలిసి పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, డైరెక్టర్లు పంజాలసత్తయ్య గౌడ్ , బద్దం అంజిరెడ్డి, జిట్ట నర్సిరెడ్డి, భానోత్ మధునాయక్, సురకంటి బాల్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, సంకూరి నాగరాజు, సర్పంచులు తలబోయిన గణేష్ యాదవ్, గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, బొక్క వసుమతి, అరిగె సుదర్శన్, పిస్క లక్ష్మీ లక్ష్మీనారాయణ, నునవత్ శ్రీనివాస్, గుండెబోయిన రమేష్ యాదవ్, ఆవుర్ల పద్మ శ్రీశైలం, రక్తని స్వప్నకుమార్, మన్నె రాజెందర్, ఎంపీటీసీలు గోరుకంటి బాలచందర్, కొలను సత్యమణి, గండు వసంత బస్వయ్య, వాణివీరునాయక్, జిట్ట రజిత అమరెందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురకంటి సతిరెడ్డి, చీర ఐలయ్య ఉపసర్పంచులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే గ్రామ పంచాయతీ భవనాల ఏర్పాటు

## – ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**బీబీనగర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతోందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మహదేవపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, ఎంపీటీసీ బీమ్లానాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆకుల ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అనిత ప్రభాకర్, వార్డు సభ్యులు వెంగల భాస్కర్ రెడ్డి, మునిగాల మధు, మునిగాల సంజీవ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండెం వెంకటేష్, నాయకులు ఎలిమినేటి స్వామి రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, వెంగల ప్రతాప్ రెడ్డి, బాధిని ఆంజనేయులు గౌడ్, ఆకుల బాలకృష్ణ, మండల విద్యార్థి విభాగం నాయకులు పచ్చిమట్ల వంశి గౌడ్, యవ నాయకులు ఆకుల సాయికుమార్, వెంగల భాను ప్రకాష్ రెడ్డి, పచ్చిమట్ల పరమేష్ గౌడ్, ఆకుల అభిలాష్, మునిగాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు భరోసగా కళ్యాణ లక్ష్మి పథకం

## – ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**బీబీనగర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో మంది పేదింటి ఆడపడుచులకు భరోసగా నిలుస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఇట్టి పథకంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 64మంది లబ్ధిదారులకు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. అదే విధంగా చెక్కులతో పాటు ఎమ్మెల్యే తన వంతు సహాయంగా సొంత డబ్బులతో ఆడపడుచుల తల్లిదండ్రులకు పోచంపల్లి పట్టుచీర, దోతి వస్త్రాలను లాంఛనంగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలలో తనకు చాలా ఇష్టమైన పథకం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అని, ఈ పథకాల ద్వారా మండలంలో దాదాపు 1500 మందికి సహాయం అందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఇటీవల నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ను అడిగిన వెంటనే స్పందించి రూ. 45 కోట్లు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందని, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని ఎంపీపీకి వినతి పత్రం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం నిర్దేశించిన నాలుగు సంవత్సరాల ప్రొబుషన్ పూర్తయిన సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మాడుగుల పల్లి ఎంపీపీ శ్రీ విద్య రాజు వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రభుత్వం ఈనెల 28 నాటికి సర్వీస్ రెగ్యులర్ చేయనట్లయితే సమ్మెకు వెళ్తున్నట్లు తెలపడం జరిగింది. కార్యక్రమంలో మండల పంచాయతీల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు షేక్ ఆఫీస్ , సంతోష్, సతీష్ ,శకేర, కావ్య, కోటి, లింగం , రంజిత్ పాల్గొన్నారు

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**గుండాల, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఐకెపి కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చిన వడ్ల రాశులు పూర్తిగా తడిచి ముద్దయ్యాయి దీనితో రైతులు తీవ్ర ఆవేదనతో బుధవారం రోజున మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తూ వెంటనే ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు సంబంధిత అధికారులు వడ్ల కల్లాల వద్దకు వచ్చి రైతులకు భరోసా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు మధ్య పురం రాజు పోతర బోయిన సత్యనారాయణ దేవన బోయిన లింగయ్య పొన్నగాని నారాయణ అత్తి సత్తయ్య అన్నపర్తి బిక్షం చాగంటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ



**గుండాల, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు మద్దోజు కుమార్ చారి కుటుంబానికి బుధవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కాశయ్య ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి ఉపసర్పంచ్ పాలడుగు మల్లేష్ వేణు ఏనుగు సోమయ్య మల్లారెడ్డి స్వామి పాల్గొన్నారు

# కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్‌లో పండ్లు, పాలు పంపిణీ



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** కీర్తిశేషులు శ్రీ కూర్మి నాయుడు ద్వితీయ వర్ధంతి సందర్భంగా కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు.నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ లోని నాలుగో వార్డ్ లో బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి కీర్తిశేషులు శ్రీ కూర్మి నాయుడు ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి శ్రీమతి కృష్ణవేణి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక కమలానెహ్రూ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,జ్యూస్ ప్యాకెట్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్ల రామకృష్ణ,రమేష్ జి,మంగత నాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆధస విక్రమ్,మహేష్ బాబు,హాస్పిటల్ సూపర్నెంట్ భాను ప్రకాష్,రిటైర్డ్ టీచర్ నవరత్నం,శివ,సతీష్ చిన్నమల్లు మరియు తదితరులు పాల్గొన్నారు

# కోరే శేఖర్ పార్థివదేహానికి నివాళులర్పించిన కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని మూడవ వార్డులో ఇరిగేషన్ ఉద్యోగి కోరే శేఖర్ బుధవారం నాడు అనారోగ్యంతో మృతి చెందినారు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మూడో వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్. కోరే శేఖర్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రేసీ, ప్రియాంక,నవరత్న కుమారి, నాగమణి,లక్ష్మి,సునీత మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన పర్సనబోయిన వెంకటయ్య కుటుంబానికి ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట అనిల్ , రఘు, శీను, మల్లయ్య, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

## డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం సారాజుపేట గ్రామం నుండి గౌడ సంఘం కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం గొంగిడి నిలయంలో దూడల లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ గౌడ సంఘం అధ్యక్షుడు మొరిగాడి భూ చక్రం కాంగ్రెస్ సీనియర్ నాయకుల తో పాటు 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో చేయలేని ఎవ్వరూ చేయలేని పనులను రాష్ట్రం ఏర్పడినాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేయడం జరిగిందని వీటికి ఆకర్షితులైన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ రచ్చ రామ్ నరసయ్య నేత జి వైస్ ఎంపీపీ రవి స్థానిక సర్పంచ్ బండ పద్మ పర్వతాలు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్ ఇతర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీఓఏల డిమాండ్లు నెరవేర్చాలి : ప్రియదర్శిని మేడి



**నకిరేకల్, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** వీఓఏల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి డిమాండ్ చేశారు.నకిరేకల్ మునిసిపల్ కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మె బుధవారం కి 10వ రోజుకు చేరుకుంది.సమ్మెకు ఆ పార్టీ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో వీఓఏలు పనిచేస్తున్నార ని,పనికి తగిన వేతనం చెల్లించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యంతో పాటు, అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి,వీఓఏలుబాలకృష్ణ, యాదయ్య, శ్రీలత, రాజేష్, సంధ్య రాణి, సబితా, తారకమ్మా, అనురాధ, రేణుక, పద్మ, నవనీత, ధనలక్ష్మి బిఎస్పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివో ఏల డిమాండ్లను పరిష్కరించి నెరవేర్చాలి

## – దేవదాస్ పోకల జిల్లా



**చిట్యాల, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో గత పది రోజులుగా వివో ఏలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పక్షాన పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ బుధవారం వారికి సంఘీభావంగా వెళ్లి మద్దతు తెలియజేయడం జరిగింది. మరియు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం వివో ఏలు చేస్తున్న కష్టాన్ని గుర్తించాలి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. వారికి నెలసరి జీతం 30,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన చేస్తున్నాం అని వారితో కలిసి రోడ్లు ఊడ్చి నిరసన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైయస్సార్ టిపి నకిరేకల్ ఇంచార్జ్ పోకల అశోక్, సిఐటియు జిల్లా కార్యదర్శి నారా బోయిన శ్రీనివాసులు మరియు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, గుండా జలంధర్ రెడ్డి, గంగారం గణేష్, జంపాల వెంకన్న, మరియు వివోఏల సంఘం బాధ్యులు ఏదుల్ల లక్ష్మి, గుడిసె సువర్ణ, గుడిసె పద్మ, పాకాల సత్యనారాయణ, సత్తమ్మ, విజయ, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు, ప్రభుత్వం అండగా ఉంటుంది

## – ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కేతేపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం కేతపల్లి మండలం గుడివాడ గ్రామంలో మంగళవారం అకాల వర్షానికి పంట నష్టపోయిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు దురదృష్టవశాత్తు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వలన రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రైతులు ఆందోళన చెందవద్దని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే చిరుమర్తి తెలిపారు. ఈ మధ్యనే కురిసిన ఆకాల వర్షాల నేపధ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల విషయంలో అత్యంత సానుకూలంగా ఉండే రైతు ప్రభుత్వమని రాష్ట్రం లో ఉందన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేస్తున్నారని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు నష్టపోయిన వడ్ల మార్కెట్లను సందర్శించాలని ఆదేశించారు నష్ట పరిహారం త్వరగా అందించేందుకు కృషి చేస్తానన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శం

## – డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు పథకాన్ని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గారు మాట్లాడుతూ కంటి వెలుగు పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకం దేశంలోకి ఎక్కడ ఏ రాష్ట్రంలో కూడా లేదని ఈ కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల వాళ్ళు ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య స్థానిక సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్ ఉప సర్పంచ్ ప్రభాకర్ పిఎసిఎస్ డైరెక్టర్లు ఆర్య రమేష్ గౌడ్ గడ్డమీద శ్రీనివాస్ మరియు వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి



**చిట్యాల, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** నార్కట్ పల్లి మండలం బ్రహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పనులను బుధవారం అధికారులతో కలసి పనులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ... లక్ష ఎకారాలకు సాగు నీరందించే బ్రాహ్మణ వెల్లంల ఎత్తి పోతల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసుకొని మే నెలలో సీఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రాజెక్ట్ ను ప్రారంబిస్తామనన్నారు. ప్రాజెక్ట్ పనులకు సహకారం అందించిన రైతులకు అధికారులకు ధన్యవాదములు తెలిపారు . భూసేకరణ మరియు పెండింగ్ బిల్లులు మంజూరైనవి అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



**భువనగిరి, ఏప్రిల్ 26 (మనం న్యూస్ ):** పిఎసిఎస్ భువనగిరి ఆధ్వర్యంలో హుస్సేనాబాద్ లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ భువనగిరి చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి ,డి సి ఓ పరిమళ దేవి , సివిల్ సప్లై డిఎం డి సి ఎస్ ఓ మరియు తుమ్మేటి శ్రీశైలం డైరెక్టర్ రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**త్రిపురారం, ఏప్రిల్ 26(మనం న్యూస్) :** మండలంలోని కంపా సాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్, స్థానిక సర్పంచ్ అడివయ్యా, వైస్ ఎంపీపీ మట్టయ్య తో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ హుస్సేన్, డాక్టర్ మోబాషర్ఫుద్దీన్, డిఎల్ఓ నాగయ్య, సిహెచ్ఓ తావు నాయక్, ఊ కోటేశ్వరరావు,ఉప సర్పంచ్, లింగయ్య, పంచాయతీ కార్యదర్శి ఆవుల మమత, అూs లు నూర్జహాన్, వీణా ఆశ వర్కర్ లు వెంకటమ్మ, సైదమ్మ,పద్మ, విజయ, సలిమా, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

**హుజూర్‌నగర్, ఏప్రిల్ 26, మనం న్యూస్‌:** మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ వార్డు ఇంఛార్జ్ బాచిమంచి గిరిబాబు సహకారంతో మంజూరైన రూ. 5లక్షలతో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు



బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయసహకారాలతో 10వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు సంబంధిత ఇంటి యాజమానులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్ తేజవత్ రాజానాయక్, కోతి సంపత్‌రెడ్డి, వార్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి,వేముల వెంకన్న, నారాయణరెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**హుజూర్‌నగర్,ఏప్రిల్26,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ పట్టణంలోని ఒ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళ ఆపరేషన్‌కు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్ డా. ధనరాజ్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు డా. ధనరాజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.



## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

**– 150కే జీల బెల్లం, 10కేజీల పట్టిక, 10లీటర్ల నాటుసారా పట్టివేత**

**హుజూర్‌నగర్, ఏప్రిల్ 26, మనం న్యూస్‌:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి, చింతలపాలెం మండలాల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విస్త ృత దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ జీ. నాగార్జున్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి



గ్రామంలో ఆరవింద్ అనే వ్యక్తి 50కేజీల బెల్లం, 10కేజీల పట్టిక టీవీఎస్ మోటర్‌సైకిల్‌పై తరలిస్తుండగా పట్టుకున్నామని, చింతలపాలెం మండలం ప్లీకానాయక్ తండాకు చెందిన బానోత్ సుమన్‌నాయక్ తండ్రి కెట్యా, బానోత్ గోపి తండ్రి రెడ్యానాయక్ అనే వ్యక్తి ఇంటి నుండి 100కేజీల బెల్లం, 10లీటర్ల నాటుసారా పట్టుకుని స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు 7డ్రమ్ముల కల 1400లీటర్ల బెల్లం వాష్‌ను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో హుజూర్‌నగర్ ఎక్సైజ్ ఎస్ఐ. సతీష్‌కుమార్‌రెడ్డి, దివ్య, వెంకన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## సమ సమాజ స్థాపన సీపీఐ లక్ష్యం

**– సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు**

**హుజూర్‌నగర్, ఏప్రిల్ 26, మనం న్యూస్‌:** సమ సమాజ స్థాపన సీపీఐ లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పోరాడితే ఏమి లేదు బానిస సంఖ్యలు తప్ప అన్న కారల్ మార్క్స్ నినాదంతో పోరాడి ప్రాణాలర్పించుకున్న అమరవీరుల గుర్తుగా మే డే వేడుకలు జరుపుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేఖంగా ప్రజా ఉద్యమాలు చేపట్టడంలో సీపీఐ ముందు ఉంటుందన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసేది ఏఐటీయూసీ నే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాల శ్రీనివాస్, దేవరం మల్లిశ్వరి, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు యల్లావులు రమేష్, దొంతగాని సత్యనారాయణ, గుండా రమేష్, జడ వెంకన్న, పశ్య వెంకట్‌రెడ్డి, చేన్నగాని సైదులు, సోమగాని కృష్ణ, స్టాలిన్, మామిడి వెంకయ్య, ఉమా పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత తరలిరండి

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు

**మునుగోడు ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** విద్యార్థి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందుల సైదులు పిలుపునిచ్చారు. మునుగోడు మండల పరిధిలోని కొరటికల్లు గ్రామంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ వద్ద నిరుద్యోగుల నిరసన కార్యక్రమం చేపట్టనున్నామని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నోటిఫికేషన్లు వేసినట్టే వేసి పేపర్



లీకేజీలు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వంపై గళమెత్తి బుద్ధి చెప్పాలని అన్నారు. పేపర్ లీకేజీ కుంభకోణాన్ని ఎప్పటికప్పుడు యువజన కాంగ్రెస్ ఎండ కొడుతూనే వస్తుందన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం ఉద్యమించిన యువజన కాంగ్రెస్ విజయం సాధించిందని గుర్తు చేశారు.పోరు బాటతోనే విద్యార్థి నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని మునుగోడు నియోజకవర్గం నుండి నిరుద్యోగ యువత కదం తొక్కి నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో అంజి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ధాన్యం బస్తాలు కూలి నలుగురికి గాయాలు

**పెన్‌పహాడ్, ఏప్రిల్26(మనం న్యూస్):** మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలోని నారాయణగూడెం, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా అందులో ధాన్యం కంటల వేయగా బస్తాలను హమాలి కూలీలు లారీలో లోడ్ చేస్తున్న క్రమంలో ఈప్రమాదం జరిగిందని తోటి కూలి చెపుతున్నారు. గ్రామస్థులు తెల్పిన వివరాల ప్రకారం.........మంగళవారం సాయంత్రం వరకు కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటలు వేసి ధాన్యం బస్తాలను బుధవారం తెల్లవారుజామున నుంచి హమాలి కూలీలు లారీలో లోడ్ చేస్తున్నారు. ఈక్రమంలో బస్తాలు ఒక్కసారిగా జారీ మీద పడడంతో అదే గ్రామానికి చెందిన ఉప్పరి వెంకన్నకుకాలు విరిగింది. భీంపంగి వెంకన్నకు చాతీపై బలంగా తగిలింది. మామిడి వెంకన్న, కడెం సుందరయ్యకు స్వల్ప గాయాలు కావడంతో వీరిని 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డా వారిని తహసిల్దార్ శేషగిరిరావు ఆసుపత్రిలో వారి ఆరోగ్య పరిస్థితుల డాక్టర్లను ఆడిగి తెలుసుకున్నారు. భాదిత కుటుంబాలకు సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు. బాదితులను బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మామిడి పరందములు, సింగిల్



విండో ఛైర్మన్ నాతల జానకిరాంరెడ్డి, కట్ల నాగర్జున, షేక్ మస్తాన్, సీఈఓ ఆలకుంట్ల సైదులు సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## తిరుమలగిరిలో భారీ వర్షం

**తిరుమలగిరి, ఏప్రిల్26(మనం న్యూస్):** తిరుమలగిరి మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అధికారులు లెక్క ప్రకారం 28మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. రైతులు వరి ధన్యాన్ని కోసి సెర్ప్, పీఏసీఎస్ కేంద్రాలలో పోశారు. భారీ వర్షానికి రాశులు పోసిన ధాన్యం పట్టాలు కప్పినప్పటికి కింది నుండి నీరు పోయి తడిసిపోయాయి. కాంటులు వేసినా బస్తాలు కొన్ని వాన వరద నీళ్లకు తడిసి ముద్దయినాయి. ఆకాల వర్షం ఈరబి సీజన్‌లో రైతులను వెంటాడుతుంది. వడగండ్ల వాన, ఆకాల వర్షాలు రైతుల వరి పంట దెబ్బతీయగా కొద్దిపాటిగా చేతికొచ్చిన పంట



అమ్ముకోవడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోయాగా ఆకాల వర్షంతో తడిసి కొంత మరింత నష్టం చేయచేస్తుంది. ఈరబి సీజన్లో ఆకాల వర్షాలు రైతులను కోలుకోకుండా దెబ్బతిస్తుంది.



## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

**తిరుమలగిరి, ఏప్రిల్26(మనం న్యూస్):** తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో సీపీఐ గ్రామశాఖ సమావేశం కామ్రేడ్ ఎండి ఎక్బల్ ఇంటిలో కామ్రేడ్ నాగులగాని మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఎల్లముల యాదగిరి మాట్లాడుతూ మే 1నుండి 7వ తేది వరకు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు తమ పర్వదినంగా జరుపుకోవాలని అందులో భాగంగానే మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడలో ఎర్రజెండాలను ఎగరవేసి మేడేను జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి తపిరాల శ్రీకాంత్, ఎండి ఎక్బాల్, ఎల్లంల సైదులు, నాగులగాని మల్లయ్య, కనుకు అశోక్, ఎల్లంల కొమురయ్య, వెంకన్న, యాకన్న పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరణ

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్26(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు సేకరిస్తున్నట్లు మండల విస్తరణ అధికారులు ఎన్. సత్యం, శోభారాణిలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాల వర్షానికి పంట నష్టపోయిన రైతుల పంట పొలాల వద్దకు వెళ్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు, రైతులు ఉన్నారు.

## విద్యుత్‌దాఘాతంతో గేదె మృతి



**నడిగూడెం, ఏప్రిల్26(మనం న్యూస్):** నడిగూడెం మండల కేంద్రానికి చెందిన కుంభం శ్రీనుకు చెందిన గేదె నడిగూడెం కొత్త శివాలయం దగ్గర మేతకు వేళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ. 50వేలు ఉంటుందని బాదితుడు శ్రీను తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎంపీపీ



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్26 (మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్యయాదవ్ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ గౌసుద్దీన్, వీబీకే మన్నె సుజాత, మన్నె గోవర్దన్, కందుకూరి సైదులు, నవీన్, గురుమైసయ్య, వీరాంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయశాస్త్రంలో మాస్టర్స్ పట్టా



**నాగారం, ఏప్రిల్26(మనం న్యూస్):** నాగారం మండల కేంద్రానికి చెందిన గుండగాని అంబయ్యగౌడ్-వెంకటమ్మల కుమారుడు గుండగాని భరత్ ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ ఆఫ్ లండన్ నుండి న్యాయశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా భరత్ ఫోన్ ద్వారా సంబాషిస్తూ ప్రపంచంలోని ఎంతో మంది దేశాధ్యక్షులు, మహనీయులు, నోబెల్ గ్రహీతలు చదివినటువంటి యూనివర్సిటీ ఆఫ్ లండన్ నుండి డిగ్రీ పొందటమే కాకుండా డిస్టంక్షన్ కూడా సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. ఈసందర్బంగా భరత్‌ను గ్రామస్థులు, నియోజకవర్గంలోని పలువురు నాయకులు అభినందించారు.

## ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసి సంరక్షించాలి



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసి సంరక్షించాలని ఎంపీడీవో ఉమేష్ చారి అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని సీతారాం పురం గ్రామంలో వన నర్సరీని పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇంఛార్జి ఎంపీఓ ఉపేందర్‌రావు, కార్యదర్శి నాగయ్య, టీఏ దీపిక, పీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య ఉన్నారు.

## చింతపల్లి మండలంలో కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె

### .....చీపుర్లతో ఊడ్చుకుంటూ వినూత్న రీతిలో ధర్నా



**చింతపల్లి ఏప్రియల్ 26(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏలు బుధవారం ప్రాంగణం చీపుర్లతో ఊడ్చుతూ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జంగయ్య వమాట్లాడుతూ.......రూ.26000 వేతనం అందించి సీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎంతో కాలంగా పని చేస్తున్న ఉద్యోగులకు పది లక్షల భీమా సౌకర్యం కల్పించి ఉదోగ్య భద్రత కల్పించాలని కోరారు. నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం వారికీ శాపంగా మారింది. ఈ కార్యక్రమంలో నిర్మల, సందపట్ల విజయరాణీ, శ్రీలత, కుర్మేటీ చైతన్య, బేబీ, కవిత, శ్రీను పాల్గొన్నారు.

## సమస్యల సుడిగుండంలో మాల్ బస్టాండ్

### ప్రయాణికులకు కనీస వసతి సౌకర్యాలు కరవు పట్టించుకోని అధికారులు



**చింతపల్లి ఏప్రియల్ 26(మనం న్యూస్):** సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకేశ్వరనగర్(మాల్) ఆర్టీసీ బస్టాండ్ సమస్యల వలయంలోచిక్కుకోని దర్శనమిస్తోంది. బస్టాండ్‌కు నిత్యం తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి వేలాది మంది ప్రయాణీకులు వస్తుంటారు.వారికీ తాగునీటి వసతి సౌకర్యం, మరుగుదొడ్లు, విశ్రాంతీ తీసుకోవడానికీ కూర్చిలు ఏర్పాటు చేయకపోవడంతో వారు సమస్యలతో సతమత మవుతున్నారు. ఆర్టీసీ అధికారులు మాత్రం ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి.....సురక్షితంగా గమ్యస్థానాలకు చేరండి. అన్న నినాదాలు కేవలం ప్రకటనలకే తప్ప వాటిని ఆచరించడంలోపూర్తిగా విఫలమవుతున్నారు.

**......మురుగుకూపంగా మారిన బస్టాండ్ పరిసరాలు......**



గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) సాగర్ హైవే కావడంతో పాటు రెండు జిల్లాల సరిహద్దు ప్రాంతంలో ఉంది. సాగర్-రహదారికీ ఇరువైపుల రెండు ప్రధాన మురికి కాల్వల నిర్మాణ పనులు చేపట్టలేదు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చొరవ తీసుకోని మురికి కాల్వల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయుటకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వారు పనులు పూర్తి చేయాలనినోటీసులు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం పాత మాల్‌లో కనీసం మురికి కాల్వలు లేవు.మురికి నీరు-వర్షపు నీరు ప్రవహించి నేరుగా బస్టాండ్ ప్రాంగణంలో చేరుతోంది. దీంతో నెలల తరబడి నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన రావడం జరుగుతోంది. ప్రయాణీకులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకవర్గం, ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్య పరిష్కారించాలని స్థానికులు కోరుతున్నారు.

## 28న మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్ జన జాతర



**త్రిపురారం, ఏప్రిల్ 26(మనం న్యూస్) :** సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న అంతరాలు దోపిడీదారుల కుట్రలకు సబ్బండ కులాలు బలవుతున్నాయని మూఢనమ్మకాలు అజ్ఞానం వైపు ప్రజలు తీసుకెళ్తున్నారని విజ్ఞానం వైపు మళ్ళించడమే జన జాతర ఉద్దేశమని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను పేర్కొన్నారు. బుధవారం త్రిపురారం మండల కేంద్రంలో, దళిత, సామాజిక ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జనజాతర కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశం అభివృద్ధి జరగాలన్న సమ సమాజం నిర్మాణం జరగాలన్న చదివే ప్రాధాన్యమని చదువులోని శాస్త్ర సాంకేతిక విజ్ఞానే ప్రధానం తప్ప మూఢనమ్మకాలు జ్యోతిష్యాలు కావని వారు అన్నారు. చరిత్రని తుడిపి వేయాలని చూస్తున్న మనువాదులు చరిత్రలో కనుమరుగవడం ఖాయమని వారు అన్నారు. ఏప్రిల్ 28న నల్లగొండ ఎస్బిఆర్ ఫంక్షన్ హాల్లో పూలే అంబేడ్కర్ జన జాతర జయప్రదం చేయవలసిందిగా ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీ రామ్ నాయక్, రిటైర్డ్ ఐఏఎస్ చోలేటి ప్రభాకర్ మరియు సుంకిరెడ్డి నారాయణరెడ్డి పగడాల నాగేందర్ గాదే లింగస్వామి అనిత కుమారి బాబా చక్రహరి రామారావు సుధాకర్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు మేకల వెంకన్న, కలకోటి శ్రీను, అవురేండ్ల మనోజ్, అవురేండ్ల సురేష్, అవురేండ్ల రమేష్, పడిశాల శంకరయ్య, మామిడి శ్రీను జేరిపోతుల జానయ్య, రామకృష్ణ బోయ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు కొట్టుకుపోయిన ఇళ్ల రేకులు

### కుటుంబానికి కుంభం ఆర్థిక సాయం



**భువనగిరి, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** భువనగిరి మున్సిపాలిటీ లోని అర్బన్ కాలనీ లో మంగళవారం రాత్రి భారీ వర్షం గాలి బీభత్సానికి స్థానిక అర్బన్ కాలనీలో ఇండ్ల రేకులు కొట్టుకుపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ సందర్శించి కుటుంబానికి తాత్కాలిక మరమ్మతుల కోసం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా పోలిశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ కని విని ఎరుగని రీతిలో మునుపెన్నడూ లేని విధంగా భువనగిరి పట్టణంలోఅర్బన్ కాలనీ 16వ వార్డ్ లో భారీ బలమైన ఈదురుగాలులు వీచీ భారీగా కురిసిన వర్షాలకు నిరుపేద కుటుంబానికి చెందిన గాదె కవిత లక్ష్మీ నారాయణ ఇళ్ళు పైన ఉన్న రేకులు లేచిపోవడం తో గృహములోని విలువైన నిత్యవసర వస్తువులు కొట్టుకుపోయాయని, కట్టు బట్టలతో వారి కుటుంబం పూర్తిగా నిరాశురాలయ్యారని అన్నారు. కుటుంబ సభ్యులు కూలి ఆధారిత జీవనోపాధి పొందుతున్న బీద కుటుంబాన్ని ప్రకృతి విపత్తు కింద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అకాల బీభత్స వర్షానికి నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణానికీ 20 భాస్తల సిమెంట్ ఇప్పిస్తానని వారి కుటుంబాన్నికి అండగా ఉంటామని ధైర్యం, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో కడారి వినోద్ కుమార్, జగదీశ్, బాల కృష్ణ, అభినేయ, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**అనంతగిరి ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** వర్షాలతో ఈదురు గాలులతో వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారి పంట నష్టాన్ని సంబంధిత అధికారులు సమీక్ష చేసి తెలుసుకొని రైతులను ఆదుకోవాలని అదేవిధంగా ఐకెపి సెంటర్ నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలింపును సులభతరం చేయాలి అని అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒ ప్రకటన లో తెలిపారు. గత మూడు రోజుల నుండి కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంటలకు తీవ్రంగా నష్టం కలిగిందని, అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో ప్రతి చివరిగింజ వరకు కొనాల్సిందేనని అదేవిధంగా ఐకెపి నుండి ధాన్యం తరలింపు సులభతరం చేసి రైతులని ఆదుకోవాలి ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రభుత్వం ఐకెపి సెంటర్ నుండి కొనుగోలు చేసే నిబంధనల వల్ల గత మూడు రోజుల నుండి కురిసిన వర్షాలు వల్ల పంటను ఆరబెట్టలేక తీవ్ర అవస్థలు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామం నుండి ఐకెపి సెంటర్ల ద్వారా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు న్యాయం చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## జర్నలిస్ట్ నాగేంద్ర కుటుంబానికి పరామర్శ



**అనంతగిరి,ఏప్రిల్ 26మనం న్యూస్:** మండలం టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు నాగేంద్రబాబు సోదరుడు ఇటీవల యాక్సిడెంట్లో మరణించడం జరిగింది. బుధవారం ఆయన దశ దిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్ పాల్గొని నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా అంజన్ గౌడ్ మాట్లాడుతూ నాగేంద్రబాబు కుటుంబానికి ఎప్పుడు తన వంతు సహకారం ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు, టియుడబ్ల్యూ జే హెచ్-143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంగవీటి శ్రీనివాసరావు,మతంగి సురేష్ , బాదే రాము,కాసర్ల సత్యరాజు,నూకపంగు ఈదయ్య,నకిరికంటి కరుణాకర్, కొత్తపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బాప్టిస్ట్ చర్చిలో వేసవి తరగతులు ముగింపు



**కోదాడ,ఏప్రిల్ 26మనం న్యూస్:** స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో వేసవి బైబిల్ తరగతులు ఘనంగా నిర్వహించారు.100 మంది పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని బైబిల్ పాఠాలను పాటలను ఉత్సాహంగా నేర్చుకున్నారు.బైబిలు జరుగుతున్న ఏసుప్రభు యొక్క ప్రేమ ప్రేమను వెల్లడిపరుస్తూ స్ ఎంతో నైపుణ్యంగా వారికి బోధించారు.ఈ వేసవి బైబిల్ తరగతుల్లో పిల్లలు ఎంత వచ్చినాము సంతోషం కనబడింది.క్లాసుల ముగింపులో వచ్చిన స్టూడెంట్స్ అందరికీ సర్టిఫికెట్లు బహుమానాలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో కోటయ్య జగ్గునాయక్,మాన్విత తళిత కొరియోగ్రాఫర్గా మంచిగా మంచిగా రానిచ్చారు.పిల్లలకు టీచర్స్ గా తబిత,ద్రాక్షావల్లి,విజయ,సరిత,సీత,సునీత,భాగ్యశ్రీ,రాణి,బబ్లీ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో రాంబాబు,ప్రభాకర్,కళ్యాణ్,అజయానంద్ తదితరులు పాల్గొన్నారు




## మండల సర్వసభ్య సమావేశం

**మాడుగుల పల్లి ఏప్రిల్ 26 (మనం న్యూస్) :** మాడుగులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి సీసీ రోడ్లు నిర్మాణానికై 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇట్టి పనులు పూర్తి ప్రగతిలో ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్ రెడ్డి , రవికుమార్ , ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీకి జెడ్పిటిసి రాజీనామా

**గార్ల ఏప్రిల్ 26 (మనం న్యూస్):** గార్ల మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు బుధవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక పొంగులేటి కోరంల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని 14 గ్రామాలకు రహదారి లేని రాంపురం బ్రిడ్జి ఈరోజు వరకు కట్టకపోవడం దారుణం అన్నారు బంగారు తెలంగాణ అని చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాజకీయంగా ఖమ్మం జిల్లా రాజకీయ నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అన్నారు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ ను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినందుకు నిరసనగా నాతో పాటు 30 మంది కార్యకర్తలు రాజీనామా చేస్తున్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గుండా వెంకట్ రెడ్డి ఆడపు వెంకటేశ్వర్లు తాళ్లూరు విజయ కుమారి సురేష్ శ్రీను మీరా పటాన్ శంకర్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు రద్దు చేస్తాననడం సరికాదు

**కల్లూరు ఏప్రిల్ 26 (మనం న్యూస్):** రిజర్వేషన్లను రద్దు చేస్తామని బిజెపి హోం మంత్రి అమిత్ షా మాట్లాడటం భారతదేశ ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంబాని చంద్రశేఖర్ మండలంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అనేక మతాల సమ్మేళనమని, అన్ని కులాలను గౌరవిస్తున్న లౌకికవాద దేశమని అన్నారు. స్వతంత్రం కంటే ముందే మన దేశంలో మైనార్టీలు ఉంటున్నారని మైనార్టీలకు దేశంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు జనాభ ప్రాతిపదికన వారికి చెందవలసిన వాట వారికి చెందాలని, గత ప్రభుత్వాలు అమలు చేస్తూ వారి ఆత్మ గౌరవాన్ని నిలబడేలా పనిచేస్తుంటే బిజెపి ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లను రద్దు చేస్తాననడం దురదృష్టకరమని అన్నారు. అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

## డిటిసిపి లే అవుట్లపై...... నజర్.....!

**(మొదటి పేజీ తరువాయి)**

చాలమంది రియల్టర్లు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్లు వేశారని, తరుచు ప్రజల నుండి పిర్యాధులు రావడంతో ఇటివల జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సంబంధిత మున్సిపల్ పరిధిలో అధికారులతో కూడిన ప్రత్యేక బృంధాలను రంగంలోకి దించినట్లు తెలుస్తుంది...... దీంతో జిల్లాలోని మున్సిపాలిటీలలో నిబంధనలకు విరుద్ధంగా రియల్టర్లు వేసిన వెంచర్ల బాగోతం ఎక్కడ బయట పడుతుందోననే కొంతమంది జంకుతున్నట్లు తెలుస్తుంది...... ఇప్పటికే కొందరు రియల్టర్లు ఆయా ప్రాంతాలలోని పలుకుబడి... ఉన్న రాజకీయ నాయకులతో పైరవులకు పావులు కదుపుతున్నట్లు బోగట్టా...... జిల్లాలో ఉన్న 5 మున్సిపాలిటీలలో కేటాయించిన ప్రత్యేక అధికారులకు సంబంధించి... హుజూర్ నగర్ అధనపు కలెక్టర్ మోహన్‌రావు, కోదాడ సంబంధిత ఆర్‌డిఓ, ఎమ్మార్వో, తిరుమలగిరి సూర్యాపేట ఆర్‌డిఓ, సర్వేయర్, నేరుడు చర్ల హుజూర్‌నగర్ ఆర్‌డీఓ, సూర్యాపేట అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, సర్వేయర్, ఎమ్మార్ఓలతో కూడిన బృంధాలు తనిఖీ చేయననుట్లు తెలుస్తుంది...... ఇప్పటికైన జిల్లా అధికార యంత్రాంగం 5 మున్సిపాలిటీల పరిధిలోని వెలసిన డిటిసిపి లే అవుట్లు నిబంధన ప్రకారం లే అవుట్‌లో జరిగిన అక్రమాలకు సంబంధించి సరైనా నివేధికను పాలన అధికారికి పంపుతారోలేదో వేచి చూడాలి.... లేదంటే రాజకీయ వత్తిళ్లకు తలొగ్గి తూతూ మంత్రంగానే పరిశీలించి ఎటువంటి నివేధికను ఇస్తారో అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న......

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రతి గింజను కొనుగోలు చేయాలని ఆదేశాలించినట్లు పేర్కొన్నారు. పంట నష్టంపై ప్రతిపక్షాలకు చిల్లర రాజకీయాలు తగవని హితవు పలికారు. వ్యవసాయానికి గౌరవం పెరిగిందంటే సిఎం కేసిఆర్ ప్రభుత్వంలోనేని వాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అధనపు కలెక్టర్ మోహన్‌రావు, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, సివిల్ సప్లై అధికారి పుల్లయ్య, డిఎం రాంపతితో పాటు వివిధ శాఖల అధికారులు, జిల్లాలోని మిల్లర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

**(మొదటి పేజీ తరువాయి)**

వంశీ కృష్ణ, కొండవేటి రాజేష్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలియచేశారు. ఈ బెట్టింగ్ ముఠా లో కీలక వ్యక్తి ఏ 1 నిధుతుడు బంటు రాజేష్ కుమార్ గత 3 సంవత్సరాలనుండి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు... టెలిగ్రామ్ ద్వారా హార్దిక్ బుకీ ప్యానెల్ నుండి మేయిన్ లైన్ ఆక్సిస్ తీసుకున్నాడు. ఈ లింకు ను తన బామ్మర్ది అయిన కోలా సాయి కుమార్ కి ఫార్వార్డ్ చేసి, చాలా మందికి ఈ లింక్ ను మొబైల్ ఫోన్ లో ఇన్స్టాల్ చేసి పైన తెలిపిన వ్యక్తుల తో ఒక నెటవర్క్ ని ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ కమీషన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతూ సులభంగా డబ్బులు సంపాదిస్తున్నాడు... గతంలోను క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా రాజేష్ పై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది.. మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి పర్యవేక్షణలో ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మిర్యాలగూడ 1 టౌన్ సీఐ రాఘవేందర్, ఎస్ ఐ శివ తేజ, ఎస్ ఐ విజయ్ కుమార్, 1 టౌన్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ గాఫార్, కానిస్టేబుల్ కొమ్ము రవి , హాలియా పి ఎస్ రహిమాన్, జి హుస్సేన్, బి వీరబాబు, ఎస్ వెంకటేశ్వర్లు, ఎం సైదులును జిల్లా ఎస్ పి అపూర్వరావ్ అభినందించారు....

## 2 నుండి నరసింహుడి జయంతి ఉత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి)**



మూడు రోజులపాటు ఆలయంలో భక్తులు వచ్చే నిర్వహించబడే ఆర్ధిక సేవలు తాత్కాలికంగా రద్దు చేశారు.

**శాస్త్రోక్తంగా నిత్య పూజలు.... స్వామివారి నిత్య రాబడి 14,67,354.....**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. స్వామివారి సన్నిధిలో బుధవారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతంతో ఆరంభమైన నిత్యారాధనలు రాత్రివేళ శయనోత్సవాలతో ముగిసాయి. గర్భాలయంలోని మూల మూర్తులను ప్రతిష్టా అలంకార మూర్తులను అర్చక స్వాముల వేదమంత్ర పఠణాలు మంగళ వాయిద్యాలు నడమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి వారు అమ్మవారికి సహస్రనామ పఠణాలతో తులసి అర్చనలు నిర్వహించారు. అష్టభుజ ప్రాకారమంతకంలో విశ్వక్సేనుడికి తొలి పూజతో సుదర్శనరసింహ హోమం నిత్యతిరుకల్యాణములను ఆగమశాస్త్రం రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణా పుష్పార్చన అష్టోత్తర పూజలు పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన శ్రీ శ్రీ పర్వత వర్ధినిరామలింగేశ్వర స్వామికి ముఖమండపం లో స్పటిక రామలింగేశ్వరుడికి పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతమంటపాలలో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. స్వామివారి అనుబంధ ఆలయం పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగాయి...... స్వామివారి నిత్య రాబడి 14,67,354యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 14,67,354 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.